సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావు దంపతులు

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం భక్తిపారవశ్యంతో కూడిన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు హాజరై సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు, సామూహిక శివలింగ పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ దంపతులను సభాపతి, సభ్యులు ఘనంగా సన్మానించారు.

అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజలు


కూకట్‌పల్లి పాతశివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి అయ్యప్పస్వామి దేవస్థానంలో మండల పూజలు ప్రారంభం సందర్భంగా ఆదివారం 118 మంది అయ్యప్ప మాల ధరించారు. అనంతరం అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరై పూజలు చేశారు. అనంతరం ప్రతిరోజూ అయ్యప్పస్వాములకు భిక్ష ఏర్పాటు చేసేందుకు వంటశాలను ప్రారంభించారు.

నేటి నుంచి స్వాములకు భిక్ష..

కూకట్‌పల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి మాలాధారణ చేసిన స్వాములకు నేటి నుంచి 41 రోజుల పాటు అన్నప్రసాద వితరణ ఉంటుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ఆదివారం కూకట్‌పల్లిలోని పాత శివాలయంలో అయ్యప్పస్వాములకు అన్నవితరణ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కూకట్‌పల్లిలోని అయ్యప్ప స్వాములు అన్నప్రసాదం స్వీకరించాలని కోరారు.

ఘనంగా కమ్మ సంఘం వనభోజన మహోత్సవం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పవిత్రమైన కార్తీకమాసంలో వన భోజన మహోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజన కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, టీజీఐడీసీ చైర్మన్ మొవ్వా విజయ్‌బాబు, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, కమ్మ సంఘం ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కమ్మ సంఘం సభ్యులు ఐక్యతగా ఉంటూ ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. మన కులంతో పాటు ఇతర కులాలను గౌరవిస్తూ వారికి అన్ని విధాలా తోడుగా నిలవాలని, అందరూ కలిసిమెలసి ఉండాలన్నారు. కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్తీక వన భోజనాలతో ద్వారా అందరూ ఒక చోటకు చేరుకుంటామని, సమాచార మార్పిడి ఉంటుందని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి దోహపడుతుందన్నారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కమ్మ సంఘం ప్రతినిధులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో కమ్మ కులస్థులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

వెంకటేశ్వరనగర్‌లో ఉచిత వైద్య శిబిరం


శిబిరాన్ని ప్రారంభించి పరీక్షలు చేయించుకుంటున్న రవికుమార్‌యాదవ్

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో ఎన్‌కేర్ సుమన హాస్పిటల్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీరెడ్డి ఆదివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అనంతరం రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మూత దిశగా..
ఒక్కొక్క విభాగం..!

శిథిలావస్థలో ఎర్రగడ్డ ఛాతివ్యాధుల ఆస్పత్రి

- వార్డుల కొరత.. అందని సేవలు
- యాజమాన్యం నిర్లక్ష్యంతో రోగులకు అవస్థలు

ఎర్రగడ్డలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి


ఎర్రగడ్డ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని ఛాతివ్యాధుల ఆస్పత్రి.. ఇది నగరంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో పేరెన్నికగన్నది. ఛాతివ్యాధులకు, టీబీకి సంబంధించి రాష్ట్రాల నుంచి రోగులు వచ్చి ఇక్కడ చికిత్స పొందుతుంటారు. రోజుకు వందలాది మంది ఓపీలో చికిత్స పొందుతుండగా.. మరి కొంత మంది ఆస్పత్రిలో చేరుతుంటారు. ఆస్పత్రిలో చేరేవారికి సరైన వైద్య సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో మూతపడ్డ విభాగాలు అనేకం ఉన్నాయి. మూతపడ్డ విభాగాలను తిరిగి పునరుద్ధరించడానికి అటు ప్రభుత్వం గానీ.. ఇటు ఆరోగ్యశాఖ, ఆస్పత్రి యాజమాన్యం గానీ చొరవ చూపక పోవడంతో రోగులకు మెరుగైన సేవలు అందడం లేదు. గతంలో శిథిలావస్థలో ఉన్న కారణంగా ఫీమేల్, మేల్, స్పైన్‌ఫ్లూ వార్డులను పూర్తిగా మూసివేశారు. ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు కావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటి మూలంగా రోగులు ప్రమాదాలకు గురవుతారన్న ఉద్దేశంతో ఆ విభాగాలను మూసివేశారు. దాంతో మిగతా వార్డుల్లోనే రోగులందరినీ ఉంచడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం నూతన భవనం కేర్ అండ్ సపోర్ట్ సెంటర్‌లోనే రోగులందరికి చికిత్స అందిస్తున్నారు. అంతే కాకుండా ఆస్పత్రిలో రోగుల సహాయకుల కోసం నిర్మించిన విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, వంట శాలలు కూడా మూతపడినా.. ఆస్పత్రి యాజమాన్యం ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో రోగుల సహాయకులు చెట్ల కిందే సేదతీరుతున్నారు. రోగులు వంటశాల పక్కనున్న ఆస్పత్రి మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయానికి తాళం వేసి కొన్నేళ్లుగా తెరవడం లేదు. దీనినిబట్టి చూస్తే ఆస్పత్రిలో యూనియన్ ఉందా లేదా అన్న అనుమానం వ్యక్తమవుతోంది. ఆస్పత్రి కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ పక్కన ఉన్న స్టాఫ్ క్వార్టర్స్ గదులు పాడవడంతో వాటిని ఉపయోగించడమే మానేశారు. ఇలా ఆస్పత్రిలో ఎన్నో విభాగాలు మూతపడినా.. యాజమాన్యం పట్టించుకోక పోవడం వల్ల రోగులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మూతపడ్డ విభాగాలు తెరవడానికి ప్రభుత్వం, ఆస్పత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.


ఆస్పత్రిలో మూతపడిన ప్రధాన విభాగం


తాళాలు తెరవని మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయం


రోగుల సహాయకుల విశ్రాంతి గదులు


మూతపడిన స్టాఫ్ క్వార్టర్స్


బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధనలో పాల్గొన్న బ్రాహ్మణులు



వన భోజనాల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి తదితరులు

సందడిగా కార్తీక వన భోజనాలు

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కామాక్షి బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిజాంపేట్ రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవచనం, అభిషేకాలు జరిపించారు. సంఘం అధ్యక్షుడు ఎన్‌వీఎల్ నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గర్నిపూడి రాధాకృష్ణమూర్తి, సినీ ప్రముఖులు సుబ్బరాయశర్మ, ఆలూరు గాయత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి విశేషంగా ఆకట్టుకుంది.

బాలానగర్‌లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో..

కూకట్‌పల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బాలానగర్‌లో కార్తీక వన భోజనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బాలానగర్‌లోని తెలంగాణ గార్డెన్స్‌లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజనాలకు కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం నాయలు మాట్లాడుతూ.. రెడ్డి సంక్షేమ సంఘం కోసం కార్పొరేటర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు సోమిరెడ్డి, కార్యదర్శి వీరేందర్‌రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


యాదవ సంఘం వన భోజనాల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

తెలంగాణ సంస్కృతి గొప్పది..

తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదని, అందరూ కలిసి చేసుకునే కార్తీక వన భోజనాలకు హాజరుకావడం పట్ల సంతోషంగా ఉందని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం స్నేహ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన భోజనాలు, చిల్డ్రన్స్ డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, కృష్ణయ్య, కొండారావు, లింగం తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా సత్యసాయి రథోత్సవం

భెల్‌కాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నిత్య సేవలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఓంకారం, సుప్రభాత సేవ, నగర సంకీర్తన, వేదపారాయణం వేద పఠనం జరిగాయి. శ్రీసాయి గాయత్రి పారాయణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సుగంధ పుష్పాలతో అలంకరించిన రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మేళతాళాల నడుమ బీహెచ్ఈఎల్ కాలనీ నుంచి లింగంపల్లి, చందానగర్ వీధుల్లో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక హారతి ఉత్సవం జరిగింది. వేడుకల్లో భాగంగా సోమవారం నిత్య పూజలు, సేవా కార్యక్రమాలతో పాటు ఉదయం శివపార్వతి కల్యాణం జరగనుంది.


సత్యసాయి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శ్రావణి, ఏఈ	7337557252
మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 37, వంకాయ 45, బెండకాయ 60, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 45, కాకరకాయ 51, బీరకాయ 51, క్యాబేజీ 21, బీన్స్ 50, క్యారెట్ 65, గోబి పువ్వు 30, దొండకాయ 60, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 65, బీట్‌రూట్ 35, క్యాప్సికం 55, ఆలుగడ్డ 27, కీర 23, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 12-15, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 180, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 100, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నాణ్యతగా సీసీ రోడ్ల నిర్మాణం


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నేత హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్లను నాణ్యతగా నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి సెంట్రల్ స్కూల్ నుంచి జగన్ స్టుడియో వరకు సీసీ రోడ్డు, డివైడర్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులకు ఆదివారం స్థానికులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, వీలైనంత త్వరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అంతకుముందు హన్మంత్‌రెడ్డిని కాలనీవాసులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 22వ డివిజన్ అధ్యక్షుడు వాసు, ఎన్‌ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస రావు, సాంబశివరావు, శ్రీనివాసరావు, వీరయ్య, మధు, సత్య, బాల్‌రెడ్డి, మల్లేష్, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బాధ్యతలెవరికో?

- ఎమ్మెల్యే గాంధీ పార్టీ వీడడంతో శేరిలింగంపల్లిలో నాయకత్వ కొరత
- తాత్కాలికంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యేకు బాధ్యతలు
- పూర్తిస్థాయి ఇన్‌చార్జి ఉంటేనే పార్టీ బలోపేతమవుతుందంటున్న క్యాడర్
- గ్రేటర్ ఎన్నికల్లోపు అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశం

మియాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వరకు వరుస ఓటములతో సతమతమవుతున్న బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లున్న శేరిలింగంపల్లి నియోజకవర్గంపై బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే గాంధీ పార్టీకి దూరంగా ఉంటున్నారు. దీంతో శేరిలింగంపల్లిలో క్యాడర్ భారీ సంఖ్యలో ఉన్నప్పటికీ నాయకత్వం వహించే లీడర్ కరువయ్యారు. పక్కనే ఉన్న కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇక్కడున్న క్యాడర్‌తో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని అధిష్ఠానం సూచించింది.

సాయిబాబాకే అవకాశం?

తనకు బాధ్యతలు అప్పగిస్తే సీనియర్ నేతలను, క్యాడర్‌ను కలుపుకుని పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడతానని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి విన్నవించారు. అయితే కొంత సమయం కావాలని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ చెప్పారు. ఈ క్రమంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై తన ఉపన్యాసంతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. సభ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా, మాధవరం రంగారావు, రవియాదవ్‌లను స్వయంగా కేటీఆర్ ఫోన్ చేసి అభినందించారు. ఇటీవల జరిగిన బస్తీ దవాఖానా సమస్యలపై మాజీ మంత్రి హరీష్‌రావు లింగంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు ఓ నేత సాయిబాబాను లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ అక్కడ నుంచి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న హరీశ్‌రావు, కేటీఆర్ ఆయన్ను బుజ్జగించి పార్టీ కోసం పనిచేయాలని, భవిష్యత్‌లో ప్రాధాన్యత ఉంటుందని నచ్చజెప్పారు. ఈ నేపథ్యంలో పోటీలో చాలా మంది ఉన్నప్పటికీ సాయిబాబాకే శేరిలింగంపల్లి ఇన్‌చార్జి బాధ్యతలు దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నారు.

టికెట్ హామీ ఇస్తే పార్టీలోకి వలసలు..

చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఉద్యమనేత సంగారెడ్డితో కలిసి ఇటీవల కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇంకా అనేక డివిజన్ల నుంచి ఇతర పార్టీలకు చెందిన నేతలు రావడానికి సిద్ధమవుతున్నట్లు, ఒకరిద్దరు కీలక నేతలు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ బాధ్యతలు ఎవరికో ఒకరికి ఇస్తేనే బీఆర్ఎస్ ఇతర ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.


సత్యసాయి రథోత్సవానికి హాజరైన భక్తులు

కనుల పండువగా సత్యసాయి రథోత్సవం

ఖైల్‌కాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నిత్య సేవలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఓంకారం, సుప్రభాత సేవ, నగర సంకీర్తన, వేదపారాయణం వేద పఠనం జరిగాయి. శ్రీసాయి గాయత్రి పారాయణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సుగంధ పుష్పాలతో అలంకరించిన రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మేళతాళాల నడుమ బీహెచ్‌ఈఎల్ కాలనీ నుంచి లింగంపల్లి, చందానగర్ వీధుల్లో ఊరేగించారు. అనంతరం ప్రత్యేక హారతి ఉత్సవం జరిగింది. వేడుకల్లో భాగంగా సోమవారం నిత్య పూజలు, సేవా కార్యక్రమాలతో పాటు ఉదయం శివపార్వతి కల్యాణం జరగనుంది.


బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధనలో పాల్గొన్న బ్రాహ్మణులు

సందడిగా బ్రాహ్మణ కార్తీక వన సమారాధన

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కామాక్షి బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిజాంపేట్ రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవచనం, అభిషేకాలు జరిపించారు. సంఘం అధ్యక్షుడు ఎన్‌వీఎల్ నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గర్నిపూడి రాధాకృష్ణమూర్తి, సినీ ప్రముఖులు సుబ్బరాయ శర్మ, ఆలూరు గాయత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి విశేషంగా ఆకట్టుకుంది.


పూజల్లో పాల్గొన్న అరుణ్ గురుస్వామి, రాజేశ్వర్‌రావు గురుస్వామి తదితరులు

అయ్యప్పస్వామి ఆలయంలో మండల పూజలు

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి అయ్యప్పస్వామి దేవస్థానంలో మండల పూజలు ప్రారంభం సందర్భంగా ఆదివారం 118 మంది అయ్యప్ప మాల ధరించారు. అనంతరం అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు హాజరై పూజలు చేశారు. అనంతరం ప్రతిరోజూ అయ్యప్పస్వాములకు భిక్ష ఏర్పాటు చేసేందుకు వంటశాలను ప్రారంభించారు.

భెల్ టౌన్‌షిప్‌లో నేటి నుంచి..

భెల్‌కాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో నేటి నుంచి మండల పూజలు ప్రారంభం కానున్నాయి. డిసెంబరు 26 వరకు కొనసాగే మండల పూజలు అయ్యప్పస్వామి ఊరేగింపుతో ముగుస్తాయి. ఈ దేవాలయం అత్యంత ప్రాచుర్యం పొందడంతో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారు. ఇప్పటికే దాదాపు 3వేల మంది అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. మాలధారులకు ఆలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ దేవి కల్యాణ మండపంలో డిసెంబరు 31 వరకు భిక్ష ఏర్పాటు చేశారు.

శ్మశానవాటిక ప్రహరీ కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ మసీద్‌బండలో హిందూ శ్మశాన వాటిక ప్రహరీని కూల్చడంతో పాటు గేటును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మసీద్‌బండకు చెందిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శ్మశానవాటికకు తన సొంత నిధులతో ప్రహరీ గోడ, గేటును ఏర్పాటు చేశానని, తన తండ్రి పేరుమీద నిర్మించామని చెప్పారు. దానిని ఓ వ్యక్తి తన స్వలాభం కోసం కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శ్మశానవాటిక కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.


కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి రంగారావు దంపతులు

సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం భక్తిపారవశ్యంతో కూడిన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు హాజరై సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు, సామూహిక శివలింగ పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ దంపతులను సభాపతి, సభ్యులు ఘనంగా సన్మానించారు.

వెంకటేశ్వరనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లో ఎస్‌కేర్ సుమన హాస్పిటల్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీరెడ్డి ఆదివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అనంతరం రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న రవికుమార్


కాలనీలో రోడ్డు పక్కన డంప్ చేసిన వ్యర్థాలు


చెట్ల కొమ్మలు నరికి రోడ్డుపై వదిలేసిన విద్యుత్ సిబ్బంది

అపరిశుభ్రతతో అవస్థలు

- హుడా ట్రేడ్ సెంటర్‌లో రోడ్లపై పేరుకుపోతున్న వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

గచ్చిబౌలి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్‌లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని, కాలనీ దుర్గంధభరితంగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పాత గోడలు కూల్చివేసిన వ్యర్థాలను కాలనీలోని ప్రధాన రహదారుల పక్కన ఇష్టానుసారంగా డంప్ చేస్తున్నారు. దీంతో ప్రధాన రహదారులు కుచించుకుపోతున్నాయని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను నరికి సిబ్బంది రోడ్లపై వేయడం వల్ల చెత్త పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తుందని చెబుతున్నారు. డెబ్రిస్ వేయడం వల్ల రహదారులు వ్యర్థాలతో నిండిపోయి అనారోగ్యకర పరిసరాలు కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. కనీసం నెలలో ఒక రోజు అయినా పారిశుధ్య కార్మికులు రోడ్లను శుభ్రం చేస్తే బాగుంటుందని కాలనీ వాసులు అంటున్నారు.

అధికారులు స్పందించాలి

కాలనీలో కొంతమంది ఇళ్లను ఇళ్లు, ప్రహరీ గోడలను కూల్చి వ్యర్థాలను రోడ్లపై వేస్తున్నారు. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.
- శ్రీనివాస్‌గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

రోడ్లు చెత్తతో నిండిపోతున్నాయి

విద్యుత్ వైర్లకు అడ్డువస్తున్నాయని చెట్ల కొమ్మలను కట్ చేసి ఇష్టానుసారంగా పడేస్తున్నారు. దీంతో అవి రోజుల తరబడి అలానే ఉండటంతో రోడ్లు చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి. దోమల విజృంభనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. - సతీష్‌నాయుడు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యుడు

బాత్‌రూమ్‌లో పడి వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బిగ్ బాస్కెట్ వేర్‌హౌస్ బాత్‌రూమ్‌లో పడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మండలం ఘనపురం గ్రామానికి చెందిన మేకల బాబు(27) గుండ్లపోచంపల్లిలోని బిగ్ బాస్కెట్ వేర్‌హౌజ్‌లో వారం రోజుల నుంచి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతనికి భార్య దివ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఆయన ఆదివారం బిగ్ బాస్కెట్ వేర్‌హౌజ్ బాత్‌రూమ్‌లో పడిపోయి ఉన్నాడు. గమనించిన సెక్యూరిటీ గార్డు యాజమాన్యానికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న యాజమాన్యం పేట్‌బషీరాబాద్ పోలీసులకు, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వేర్‌హౌజ్ దగ్గరకు చేరుకున్న కుటుంబ సభ్యులు బాబు మృతికి యాజమాన్యమే కారణమంటూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని బాబును పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

ఆప్ సభ్యత్వ నమోదు ప్రారంభం

కుత్బుల్లాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆమ్ ఆద్మీ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి వివేకానందచారి ఆధ్వర్యంలో చింతల్ ప్రధాన రోడ్డు సంజీవయ్యనగర్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడం, సభ్యత్వాన్ని పెంచేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అంతకుముందు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా కమ్మ సంఘం వనభోజనాలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పవిత్రమైన కార్తీకమాసంలో వన భోజన మహోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన భోజన కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, టీజీఐడీసీ చైర్మన్ మొవ్వా విజయ్‌బాబు, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, కమ్మ సంఘం ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కమ్మ సంఘం సభ్యులు ఐక్యతగా ఉంటూ ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. మన కులంతో పాటు ఇతర కులాలను గౌరవిస్తూ వారికి అన్ని విధాలా తోడుగా నిలవాలని, అందరూ కలిసిమెలసి ఉండాలన్నారు. కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. కార్తీక వన భోజనాలతో ద్వారా అందరూ ఒక చోటకు చేరుకుంటామని, సమాచార మార్పిడి ఉంటుందని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి దోహపడుతుందన్నారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కమ్మ సంఘం ప్రతినిధులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో కమ్మ కులస్థులు పాల్గొన్నారు.


మహారుద్రహోమంలో పాల్గొన్న భక్తులు

సాయిదత్త గణపతి ఆలయంలో మహారుద్ర హోమం

రాయదుర్గం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో ఆదివారం లక్ష్మీగణపతి సహిత మహారుద్ర హోమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దినేష్‌యాదవ్, అనురాగ్‌రెడ్డి, రవీందర్, వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

బిడ్డ పుట్టిందనే సంతోషం తీరకుండానే..

- రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి
- కుమార్తెను చూసి వస్తుండగా నల్లగొండ జిల్లాలో ఘటన


మృతిచెందిన శ్రీనివాసరావు

వేములపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కుమార్తె పుట్టిందనే సంతోషం తీరకుండానే ఓ తండ్రి అనంతలోకాలకు వెళ్లాడు. కుమార్తెను చూసి తిరిగి వస్తుండగా ఆదివారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా వేటపాలెం గ్రామానికి చెందిన బొడ్డు శ్రీనివాసరావు(34) హైదరాబాద్‌లోని చందానగర్‌లో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం కుమార్తె పుట్టడంతో చూసేందుకు వెళ్లి ద్విచక్రవాహనంపై ఆదివారం ఉదయం హైదరాబాద్‌కు బయలుదేరాడు. వేములపల్లి మండల కేంద్రం సమీపంలోకి చేరుకోగానే ముందు వెళ్తున్న ద్విచక్రవాహనం నెమ్మది కావడంతో శ్రీనివాసరావు నడుపుతున్న ద్విచక్రవాహనం దానికి తాకింది. ఈ క్రమంలో శ్రీనివాస్‌రావు అదుపుతప్పి కింద పడిపోగా, అదే సమయంలో పక్కనుంచి వెళ్తున్న ట్రాక్టర్ అతని ఛాతిపై నుంచి వెళ్లింది. గమనించిన పోలీసులు, స్థానికులు వెళ్లి చూడగా శ్రీనివాసరావు విగతజీవిగా పడి ఉన్నాడు. సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్‌ఐ తెలిపారు. శ్రీనివాసరావుకు భార్య భువన, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ నెల 30న శ్రీనివాసరావు తమ్ముడి వివాహం జరగాల్సి ఉండగా, ఈ ఘటనతో వారి ఇంట్లో విషాదఛాయలు నెలకొన్నాయి. శ్రీనివాసరావు తండ్రి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.


స్థానికులతో మాట్లాడుతున్న భరతసింహారెడ్డి

సమస్యలు పరిష్కరించేందుకు కృషి

పేట్‌బషీరాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరతసింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ గ్రామం హరిజన బస్తీలో ఆదివారం స్థానికులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో రోడ్డు, మురుగునీరు, నూతన పైపులైన్ వేయాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరత్ వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు బలరాం, సాయిలు, బాలరాజు, పరమేష్, యాదయ్య, దుర్గయ్య, ప్రతాప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పేట్ బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో యాసిడ్ తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన జాన్ అమృత్(26) అదే ప్రాంతానికి చెందిన కావ్యను ప్రేమ వివాహం చేసుకున్నాడు. జీడిమెట్లకు వలస వచ్చి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. ఇటీవల కావ్య డెలివరీ కోసం బిహార్‌లోని పుట్టింటికి వెళ్లగా జాన్ అమృత్ ఒంటరిగా ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 14న మద్యం తాగిన అనంతరం యాసిడ్ తాగుతూ ఫోన్‌లో రికార్డు చేసి భార్యకు పంపించాడు. 15న ఉదయం భార్య కావ్య చూసి జీడిమెట్లలో ఉంటున్న వారికి చెప్పింది. వెంటనే వారు అతడిని ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసి ఉస్మానియాకు పంపించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.

రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 37, వంకాయ 45, బెండకాయ 60, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 45, కాకరకాయ 51, బీరకాయ 51, క్యాబేజీ 21, బీన్స్ 50, క్యారెట్ 65, దొండకాయ 60, చిక్కుడుకాయ 65, గోరుచిక్కుడు 65, బీట్‌రూట్ 35, క్యాప్సికం 55, ఆలుగడ్డ 27, కీర 23, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, పుట్టగొడుగులు 45, అల్లం 100, వెల్లుల్లి 160.

నాణ్యతగా సీసీ రోడ్ల నిర్మాణం


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నేత హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్లను నాణ్యతగా నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి సెంట్రల్ స్కూల్ నుంచి జగన్ స్టుడియో వరకు సీసీ రోడ్డు, డివైడర్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులకు ఆదివారం స్థానికులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, వీలైనంత త్వరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అంతకుముందు హన్మంత్‌రెడ్డిని కాలనీవాసులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 22వ డివిజన్ అధ్యక్షుడు వాసు, ఎన్ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస రావు, సాంబశివరావు, శ్రీనివాసరావు, వీరయ్య, మధు, సత్య, బాల్‌రెడ్డి, మల్లేష్, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బాధ్యతలెవరికో?

- ఎమ్మెల్యే గాంధీ పార్టీ వీడడంతో శేరిలింగంపల్లిలో నాయకత్వ కొరత
- తాత్కాలికంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యేకు బాధ్యతలు
- పూర్తిస్థాయి ఇన్‌చార్జి ఉంటేనే పార్టీ బలోపేతమవుతుందంటున్న క్యాడర్
- గ్రేటర్ ఎన్నికల్లోపు అధిష్ఠానం నిర్ణయం తీసుకునే అవకాశం

మియాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వరకు వరుస ఓటములతో సతమతమవుతున్న బీఆర్‌ఎస్ పార్టీ గ్రేటర్ ఎన్నికల్లో సాత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లున్న శేరిలింగంపల్లి నియోజకవర్గంపై బీఆర్‌ఎస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నారు. బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే గాంధీ పార్టీకి దూరంగా ఉంటున్నారు. దీంతో శేరిలింగంపల్లిలో క్యాడర్ భారీ సంఖ్యలో ఉన్నప్పటికీ నాయకత్వం వహించే లీడర్ కరువయ్యారు. పక్కనే ఉన్న కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇక్కడున్న క్యాడర్‌తో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని అధిష్ఠానం సూచించింది.

సాయిబాబాకే అవకాశం?

తనకు బాధ్యతలు అప్పగిస్తే సీనియర్ నేతలను, క్యాడర్‌ను కలుపుకుని పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడతానని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి విన్నవించారు. అయితే కొంత సమయం కావాలని, త్వరలో నిర్ణయం తీసుకుంటామని కేటీఆర్ చెప్పారు. ఈ క్రమంలో నిర్వహించిన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై తన ఉపన్యాసంతో కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. సభ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా, మాధవరం రంగారావు, రవియాదవ్‌లను స్వయంగా కేటీఆర్ ఫోన్ చేసి అభినందించారు. ఇటీవల జరిగిన బస్తీ దవాఖానా సమస్యలపై మాజీ మంత్రి హరీష్‌రావు లింగంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు ఓ నేత సాయిబాబాను లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేస్తూ అక్కడ నుంచి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న హరీశ్‌రావు, కేటీఆర్ ఆయన్ను బుజ్జగించి పార్టీ కోసం పనిచేయాలని, భవిష్యత్‌లో ప్రాధాన్యత ఉంటుందని నచ్చజెప్పారు. ఈ నేపథ్యంలో పోటీలో చాలా మంది ఉన్నప్పటికీ సాయిబాబాకే శేరిలింగంపల్లి ఇన్‌చార్జి బాధ్యతలు దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నారు.

టికెట్ హామీ ఇస్తే పార్టీలోకి వలసలు?

చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఉద్యమనేత సంగారెడ్డితో కలిసి ఇటీవల కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఇంకా అనేక డివిజన్ల నుంచి ఇతర పార్టీలకు చెందిన నేతలు రావడానికి సిద్ధమవుతున్నట్లు, ఒకరిద్దరు కీలక నేతలు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ బాధ్యతలు ఎవరికో ఒకరికి ఇస్తేనే బీఆర్‌ఎస్ ఇతర ప్రధాన పార్టీలకు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.


నూతన సంక్షేమ సంఘం సభ్యులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

ఎన్టీఆర్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులకు అభినందనలు

షాపూర్‌నగర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ ఎన్టీఆర్‌నగర్ నూతన సంక్షేమ సంఘం సభ్యులను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అభినందించారు. ఆదివారం ఎన్టీఆర్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు షాపూర్‌నగర్‌లోని శ్రీశైలంగౌడ్ నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించి మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కాలనీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతానని మాజీ ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు అంజన్‌గౌడ్, అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మీర్జా అజ్మత్‌బేగ్, వీరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్‌గౌడ్, షబ్బీరుద్దీన్, శ్రీనివాస్‌గుప్త, సయ్యద్ బాలి, కోశాధికారి శ్రీనివాస్‌గౌడ్, సల్మాన్, కార్యనిర్వాహక కార్యదర్శి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న భరత్‌సింహారెడ్డి

సమస్యలు పరిష్కరించేందుకు కృషి

- **బీజేపీ నేత భరత్‌సింహారెడ్డి**

పేట్‌బషీరాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ గ్రామం హరిజన బస్తీలో ఆదివారం స్థానికులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో రోడ్డు, మురుగునీరు, నూతన పైపులైన్ వేయాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరత్ వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు బలరాం, సాయిలు, బాలరాజు, పరమేష్, యాదయ్య, దుర్గయ్య ప్రతాప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నేత హన్మంత్‌రెడ్డి

నాణ్యతగా సీసీ రోడ్ల నిర్మాణం

నిజాంపేట్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): సీసీ రోడ్లను నాణ్యతగా నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతి సెంట్రల్ స్కూల్ నుంచి జగన్ స్టుడియో వరకు సీసీ రోడ్డు, డివైడర్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులకు ఆదివారం స్థానికులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, వీలైనంత త్వరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అంతకుముందు హన్మంత్‌రెడ్డిని కాలనీవాసులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 22వ డివిజన్ అధ్యక్షుడు వాసు, ఎన్‌ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస రావు, సాంబశివ రావు, శ్రీనివాసరావు, వీరయ్య, మధు, సత్య, బాల్‌రెడ్డి, మల్లేష్, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘం మండల ఉపాధ్యక్షుడిగా సాయికుమార్


నియామక పత్రం అందుకుంటున్న సాయికుమార్

దుండిగల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ మానవ హక్కుల సంఘం కుత్బుల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడిగా గాజులరామారంకు చెందిన సాయికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ మానవ హక్కుల తెలంగాణ చైర్మన్ నవోదయ సిద్దార్థ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తన నియమాకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సాయికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా.బొర్రాస్ బాబూరావు. సాయికిరణ్, ఫిరోజ్‌అలీ, మహ్మద్ ఖురేషి, విజయ్, నందన్, మహేష్, భీమ్‌రావు, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.


కుత్బుల్లాపూర్‌లో వెలసిన ఉన్ని దుస్తుల దుకాణాలు


స్వెటర్లను కొనుగోలు చేస్తున్న ప్రజలు

వణికిస్తున్న చలి

- **ఉన్ని దుస్తులకు పెరిగిన గిరాకీ**
- **మార్కెట్‌లోకి అధునాతన మోడళ్లు**

కుత్బుల్లాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతలతో ఉదయం, రాత్రివేళల్లో జనం రోడ్లపైకి రావాలంటేనే జంకుతున్నారు. ఉదయం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు, కూలీలు అవస్థలు పడుతున్నారు. మంచు దుప్పటి కప్పుకున్న చందంగా రోజూ తెల్లవారుజామున ప్రధాన రహదారులు మంచు పొగతో దర్శనమిస్తున్నాయి. ఉదయం వేళల్లో ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి తీవ్రతను తట్టుకునేందుకు జనం స్వెటర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో ఏ షాపు చూసినా స్వెటర్ల విక్రయాలతో కిటకిటలాడుతున్నాయి.

స్వెటర్లు, జర్కిన్ల కోసం పరుగులు...

చలి తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు ఉన్ని దుస్తులను కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం చలి నేస్తాలుగా పేరున్న రక్షణ కవచాల(రగ్గులు, మఫ్లర్లు, స్వెటర్ల)కు గిరాకీ పెరిగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ నుంచి షాపూర్‌నగర్ వెళ్లే హెచ్‌ఎంటీ రోడ్డుకు ఇరువైపులా పదుల సంఖ్యలో ఈ స్వెటర్ల దుకాణాలున్నాయి. అంతేగాకుండా పెద్ద పెద్ద షాపింగ్ మాల్ వారు సైతం ఉన్ని దుస్తులను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బ్రాండెడ్ కంపెనీ దుస్తులు కొనుగోలు చేసేందుకు నగర జనం ఆసక్తి చూపుతున్నారు. కొంచెం ఖరీదైనా ఏ మాత్రం వెనుకాడకుండా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రగ్గులు రూ.300లు మొదలుకుని రూ.1000 వరకు, స్వెటర్లు రూ.700ల నుంచి రూ.2వేల వరకు, మంకీ క్యాపులు రూ.150 నుంచి రూ.400 వరకు విక్రయిస్తున్నారు. చెవులను రక్షించేలా ఉండే క్లాత్ రక్షణ కవచాలు పిల్లల కోసం రూ.350 వరకు . దర పలుకుతున్నాయి.


చెవులను రక్షించే వెరైటీ క్యాప్

చలికి జాగ్రత్త

చలి తీవ్ర పెరిగిపోవడంతో అనారోగ్యాలకు గురికాకుండా ఉండేందుకు నివారణ మార్గాలను ఎంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు, ఆస్తమా తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని, శరీరానికి ఎండ తగిలే విధంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందువల్ల సిట్రస్ జాతికి చెందిన ఉసిరి, నిమ్మకాయలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు.

నేడు జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉపకమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం 132 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఏఈ చైతన్య భార్గవ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు చంద్రగిరినగర్ చౌరస్తా, అంబేడ్కర్‌నగర్, ఉమాదేవినగర్, ఎన్టీఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్-ఎ, దుర్గాలైన్, చంద్రగిరి నగర్ బాలరాజు స్కూల్‌నగర్, వీవీనగర్ మసీద్‌లైన్, జహంగీర్ బస్తీలైన్, ఇందిరానగర్-బీ, ఎంఎఫ్ ఫంక్షన్ హాల్‌లైన్, తిరుపతిరెడ్డి బస్తీ, ఎస్సీబీనగర్‌ల్‌లో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

మహారుద్ర హోమం

రాయదుర్గం: గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో ఆదివారం లక్ష్మీగణపతి సహిత మహారుద్రహోమం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.


బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ పత్రాలను అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి


లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

పేదలకు వరం సీఎం సహాయ నిధి

కుత్బుల్లాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం లాంటిదని మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్‌కు చెందిన బోగిని రవి, సబేర భానులు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆయన సమస్యను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రూ.2.25లక్షల ఎల్‌ఓసీ పత్రాలు మంజూరు చేశారు. ఆదివారం ఎల్‌ఓసీ పత్రాలను చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు సురేశ్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, బలరాంరెడ్డి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

షాపూర్‌నగర్: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్‌ఎఫ్ ఎంతో దోహదపడుతుందని కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం వద్ద ఇటీవల అనారోగ్య కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందిన సర్ఫరాజ్ అహ్మద్, మహ్మద్ తౌసిఫ్ అహ్మద్, కాపు స్వరూపలకు ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్‌గౌడ్ ప్రజలకు సూచించారు. తౌఫిక్, మధుబాబు, జబ్బర్, ఆసీఫ్, షబ్బీర్, అంజద్‌ఖాన్ పాల్గొన్నారు.


వనభోజనాలకు వచ్చిన వారితో కిటకిటలాడుతున్న హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం


వనభోజన మహోత్సవంలో పాల్గొన్న శెట్టిబలిజ సంఘం నాయకులు

ఘనంగా కార్తీక మాసం వనభోజనాలు

- **ప్రజలతో కిటకిటలాడిన హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం**

కుత్బుల్లాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా పలువురు సామూహిక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ సమీపంలోని హిందుస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్‌ఎంటీ) అటవీ ప్రాంతానికి సుమారు 28 కుల సంఘాల వారు వెళ్లారు. దీంతో ఆ ప్రాంతమంత జనావాసంతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆడుతూ పాడుతూ రోజంతా వారు సరదాగా.. సంతోషంగా గడిపారు.

శెట్టిబలిజ సంఘం అభివృద్ధికి సమష్టిగా పనిచేద్దాం

పేట్‌బషీరాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): శెట్టిబలిజ సంఘం అభివృద్ధి కోసం అందరం సమష్టిగా పని చేద్దామని సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని శెట్టిబలిజ సంఘం 40వ వార్షికోత్సవం, వనభోజన మహోత్సవాన్ని సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని సరస్వతి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం వర్గల్ సరస్వతి ఆలయంలో కార్తీక మాస వన భోజనాలను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. శెట్టిబలిజ కులాన్ని బీసీ జాబితా నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొలగించిందని, ఈ ప్రభుత్వం అయినా తమ కులాన్ని బీసీ జాబితాలో చేర్చాలని సంఘం నాయకుడు లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డినగర్, శెట్టిబలిజ సంఘం కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అభిషేకం



జగద్గిరిగుట్ట డివిజన్‌లోని మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామి వారికి అన్నాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ శేఖర్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు రాజుయాదవ్, హరినాథ్ పంతులు, నాగరాజు, కుమార్, మంగ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- జీడిమెట్ల, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి)


జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణులు

ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం

కుత్బుల్లాపూర్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆమ్ ఆద్మీ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి వివేకానందచారి ఆధ్వర్యంలో చింతల్ ప్రధాన రోడ్డు సంజీవయ్యనగర్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడం, సభ్యత్వాన్ని పెంచేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అంతకుముందు జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుర్ర రాముగౌడ్, డా.అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పేట్ బషీరాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో యాసిడ్ తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన జాన్ అమృత్(26) అదే ప్రాంతానికి చెందిన కావ్య అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. జీవనోపాధి కోసం జీడిమెట్లకు వలస వచ్చి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. అయితే ఇటీవల భార్య కావ్య డెలివరీ కోసమని బిహార్‌లోని పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి జాన్ అమృత్ ఒంటరిగా ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 14న మద్యం తాగి.. అనంతరం యాసిడ్ తాగుతూ ఫోన్‌లో రికార్డు చేసి భార్యకు పంపించాడు. 15న ఉదయం కావ్య చూసి జీడిమెట్లలో ఉంటున్న వారికి విషయాన్ని వివరించింది. వెంటనే వారు అతణ్ణి ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి ఉస్మానియాకు పంపించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఓయూ డాక్టర్లు పోలీసులకు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బాత్‌రూమ్‌లో పడి వ్యక్తి మృతి


బాబు (ఫైల్)

పేట్‌బషీరాబాద్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): బిగ్ బాస్కెట్ వేర్‌హౌస్ బాత్‌రూమ్‌లో పడిన ఓ వ్యక్తి మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మండలం ఘనపురం గ్రామానికి చెందిన మేకల బాబు(27) గుండ్లపోచంపల్లిలోని బిగ్ బాస్కెట్ వేర్‌హౌజ్‌లో వారం రోజుల నుంచి డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతనికి భార్య దివ్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా ఆయన ఆదివారం బిగ్ బాస్కెట్ వేర్‌హౌజ్ బాత్‌రూమ్‌లో పడిపోయి ఉన్నాడు. గమనించిన సెక్యూరిటీ గార్డు యాజమాన్యానికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న యాజమాన్యం పేట్‌బషీరాబాద్ పోలీసులకు, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వేర్‌హౌజ్ దగ్గరకు చేరుకున్న కుటుంబ సభ్యులు బాబు మృతికి యాజమాన్యమే కారణమంటూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని బాబును పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

శ్మశానవాటిక ప్రహరీ కూల్చినవారిపై చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ మసీద్‌బండలో హిందూ శ్మశాన వాటిక ప్రహరీని కూల్చడంతో పాటు గేటును ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మసీద్‌బండకు చెందిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శ్మశానవాటికకు తన సొంత నిధులతో ప్రహరీ గోడ, గేటును ఏర్పాటు చేశానని, తన తండ్రి పేరుమీద నిర్మించామని చెప్పారు. దానిని ఓ వ్యక్తి తన స్వలాభం కోసం కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శ్మశానవాటిక కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 37, వంకాయ 45, బెండకాయ 60, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 45, కాకరకాయ 51, బీరకాయ 51, క్యాబేజీ 21, బీన్స్ 50, క్యారెట్ 65, గోబి పువ్వు 30, దొండకాయ 60, చిక్కుడుకాయ 65, గోరుచిక్కుడు 65, బీట్‌రూట్ 35, క్యాప్సికం 55, ఆలుగడ్డ 27, కీర 23, దోసకాయ 28, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, పుట్టగొడుగులు 45, అల్లం 100, వెల్లుల్లి 160, పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మూత దిశగా..

ఒక్కో విభాగం..!

శిథిలావస్థలో ఎర్రగడ్డ ఛాతివ్యాధుల ఆస్పత్రి

వార్డుల కొరత.. అందని సేవలు

యాజమాన్యం నిర్లక్ష్యంతో రోగులకు అవస్థలు


ఎర్రగడ్డలోని ఛాతి వ్యాధుల ఆసుపత్రి →




ఆస్పత్రిలో మూతపడిన ప్రధాన విభాగం


తాళాలు తెరవని మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం

ఎర్రగడ్డ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డలోని ఛాతివ్యాధుల ఆస్పత్రి.. ఇది నగరంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో పేరెన్నికగన్నది. ఛాతివ్యాధులకు, టీబీకి సంబంధించి రాష్ట్రాల నుంచి రోగులు వచ్చి ఇక్కడ చికిత్స పొందుతుంటారు. రోజుకు వందలాది మంది ఓపీలో చికిత్స పొందుతుండగా.. మరి కొంతమంది ఆస్పత్రిలో చేరుతుంటారు. ఆస్పత్రిలో చేరేవారికి సరైన వైద్య సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆస్పత్రిలో మూతపడ్డ విభాగాలు అనేకం ఉన్నాయి. మూతపడ్డ విభాగాలను తిరిగి పునరుద్ధరించడానికి అటు ప్రభుత్వం గానీ.. ఇటు ఆరోగ్యశాఖ, ఆస్పత్రి యాజమాన్యం గానీ చొరవ చూపక పోవడంతో రోగులకు మెరుగైన సేవలు అందడం లేదు. గతంలో శిథిలావస్థలో ఉన్న కారణంగా ఫిమేల్, మేల్, స్పైన్‌షా వార్డులను పూర్తిగా మూసివేశారు. ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు కావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటి మూలంగా రోగులు ప్రమాదాలకు గురవుతారన్న ఉద్దేశంతో ఆ విభాగాలను మూసివేశారు. దాంతో మిగతా వార్డుల్లోనే రోగులందరినీ ఉంచడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం నూతన భవనం కేర్ అండ్ సపోర్ట్ సెంటర్‌లోనే రోగులందరికి చికిత్స అందిస్తున్నారు. అంతే కాకుండా ఆస్పత్రిలో రోగుల సహాయకుల కోసం నిర్మించిన విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదులు, వంట శాలలు కూడా మూతపడినా.. ఆస్పత్రి యాజమాన్యం ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో రోగుల సహాయకులు చెట్ల కిందే సేదతీరుతున్నారు. రోగులు వంటశాల పక్కనున్న ఆస్పత్రి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయానికి తాళం వేసి కొన్నేళ్లుగా తెరవడం లేదు. దీనినిబట్టి చూస్తే ఆస్పత్రిలో యూనియన్ ఉందా లేదా అన్న అనుమానం వ్యక్తమవుతోంది. ఆస్పత్రి కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ పక్కన ఉన్న స్టాఫ్ క్వార్టర్స్ గదులు పాడవడంతో వాటిని ఉపయోగించడమే మానేశారు. ఇలా ఆస్పత్రిలో ఎన్నో విభాగాలు మూతపడినా.. యాజమాన్యం పట్టించుకోక పోవడం వల్ల రోగులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మూతపడ్డ విభాగాలు తెరవడానికి ప్రభుత్వం, ఆస్పత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.


రోగుల సహాయకుల విశ్రాంతి గదులు


మూతపడిన స్టాఫ్ క్వార్టర్స్